Regd No H/NL 16

ఏడుప్రతి 50 పైసలు

శుక్రవారం 16-4-76

MODI MILLS
SHOW - ROOM
OPENING SHORTLY

MODERN STORES
TRUNKROAD
NELLORE.

# జమీన్ రైతు

స్థాపకులు : నెల్లూరు వెంకటరామానాయుడుగారు

సంపుటి 48 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 16

నిర్మల రెస్టారెంట్
(Air Condition)
నెల్లూరు - ఫోన్ 1309
పురజనులకు నూతన పద్ధతులలో
బొంబే మీల్సు
(BOMBAY MEALS)
త్వరలో ప్రారంభించనున్నాము.
ఎదురుచూడండి!
అన్నిరకాల శల్లని పానీయములు
ఎల్లప్పుడు లభించును.



# కావలిలో ముఖ్యమంత్రి- సంబరాలు, ఆడంబరాలు!

ఏ రాష్ట్రానికైనా మకుటంలేని మహారాజు ముఖ్యమంత్రి; మకుటం మాత్రమే వున్న మహారాజు గవర్నరు. మరొక మాటలో చెప్పాలంటే-ఒకరు పాలించేవారు; ఇంకొకరు ఏలేవారు. అంతటి ఘనత వహించిన ఇద్దరూ ఒకే వారంలో-ఇంకా మాట్లాడితే పన్నెండుగంటల వ్యవధిలో-ఒకే జిల్లాకు వేంచేయడం అరుదైన విశేషమే! అవసరం ఏమిటన్నది అటుంచి, వారి రాకపోకలే మన అదృష్టంగా భావించుదాం!

ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు 13 తేది సాయంకాలం వెంకటగిరికి వచ్చి, రాత్రికి నెల్లూరు చేరుకుని, 14 ఉదయం కావలి వెళ్ళి, సాయంకాలం హైదరాబాదు రైలెక్కారు. పూలమాలల వ్యాపారాభ్యుదయ-విద్యామంత్రి శ్రీ మండలి వెంకట కృష్ణారావు ఆయన వెన్నంటి వచ్చిపోయారు.

గవర్నరు శ్రీ మోహన్‌లాల్ సుఖాడియా 15తేది ఉదయం నెల్లూరు వచ్చారు; 15 సాయంకాలం దాకా జిల్లాలో అక్కడక్కడా తిరిగి, రేపు శ్రీహరికోట వెళ్తారు.

• • •

ముఖ్యమంత్రి వెంగళరావుగార్ని

**మా విలేఖరి**

వెంకటగిరి మాజీరాజాలు వూరేగింపులో ఊరేగించి, బ్రహ్మాండమైన సభలో తెగ పొగడి సాగనంపారు మర్నాడుఉదయం నెల్లూరులో ఆనం సంజీవరెడ్డిగారి బ్రేక్‌ఫాస్టు సేవించి, కావలి వెళ్ళి 'జవహర్ భారతి' రజతోత్సవ సభలో పాల్గొని, కాలేజికి 2 లక్షలు గ్రాంటు యిస్తామని గాఢంగా ప్రకటించి, ఆర్. ఎల్. రెడ్డిగారిచేత మరొక 2 లక్షలకు వాగ్దానం పలికించి; మధ్యాహ్నంమీదట పమితి మాజీ రాజు కలికి యానాదిరెడ్డిగారి ఊరేగింపులు, ఉత్సవాలు, శివపూజలు, బహిరంగసభలో పూలంగిసేవలు అందుకొని; ఎమ్మెల్యే గొట్టిపాటి కొండపనాయుడుగారి రైతుసభను కూడా తృప్తిపరచి, 6-30 కు హైదరాబాదెక్స్‌ప్రెస్సెక్కారు.

-ఇట్లా మూడుముక్కల్లో ముగించెయ్యవచ్చు ముఖ్యమంత్రులవారి ముచ్చట్లు. ఐతే అందులో సారస్యం ఏముంటుంది చెప్పండి? ఆ ఆర్భాటాలు వర్ణించుకోవాలి; ఆ ప్రదర్శనాడంబరాలు వల్లెవేసుకోవాలి; ముఖ్యమంత్రిముందు మన నాయకుల సర్కసుఫీట్లు చెప్పుకోవాలి; ఎవరెవరు ఎంతెంతగా ఆయన కరుణార్ద్రవీక్షణాలకు పాత్రులయ్యారో తెలుసుకోవాలి; అందుకు ఎవరెంతగా తల్లడిల్లిపోయారో, తబ్బిబ్బులయిపోయారో, తంటాలు పడ్డారో గమనించాలి. కాదంటారా?

• • •

'అయ్యవారికోసం అమావాస్య ఆగద'ని ఒకపాతసామెత. అవున్నిజమే, ఆగదు. కానీ ఇప్పుడు మంత్రులకోసం, ముఖ్యామాత్యులకోసం అన్నీ ఆగుతున్నాయి; కావలిస్తే ముందుకు జరుగుతూనూ ఉన్నాయి. 1975 నవంబరు 14 తేది ప్రారంభమైన కావలి జవహర్ భారతి రజతోత్సవాలు 1976 నవంబరు 14 దాకా జరగ్గలవని మనబోంట్లు భావించడం తప్పు కాదుకానీ; ముఖ్యమంత్రిగారికోసం-'మీరు వస్తారని, మీరేరావాలని-ఎన్నాళ్ళనుండి మా ఎదురుచూపు భాగ్యనగరంవైపు!'-అంటూ, చంద్రునికోసం కలువభామవలె, ప్రియుడికోసం విరహోత్కంఠితవలె వేచి వేచి, ఎదురు చూచిచూచి, కడకు సాధించిన జవహర్ భారతీయులకు ఆ రాకలోని మాధుర్యం తెలుసుగనుక, ఏడు నెలల ముందే ముగింపుసభ జరపడం తప్పెట్లా అవుతుంది? అసలింతకూ ఇది ముగింపు సభేనా? అవునన్నారు కొందరు. కానీరేపు నవంబరు 14న ఏ.యు.జి.సి. ఛేర్మన్నో, కేంద్రవిద్యామంత్రినో పిల్చుకొచ్చి సునా

—కొరవ 7 వ పేజీలో

## గమనిక

డాక్టరు (DR)...........పి. యం. పి. (P. M. P.) అనే బోర్డులు కొల్లలుగా కన్పిస్తాయి. నిజానికి వీళ్ళు డాక్టర్లుకాదు, ఇంజక్షను చేయడం నేర్చుకొని ప్రయివేటు మెడికల్ ప్రాక్టీషనర్ల (పి. యం. పి.) మని చెప్పుకుంటున్నారు. పేరుకు ముందు డాక్టరు వ్రాసుకునే అర్హత వీళ్ళకులేదు. పి. యం. పి. అనేది డిగ్రీకాదు. కాబట్టి పేరుకు చివర్న డిగ్రీలాగ వ్రాసుకోకూడదు. వీళ్ళు షెడ్యూల్డ్ మందులు (Scheduled Medicines) ప్రిస్క్రిప్షన్లకు వ్రాయకూడదు. వీళ్ళువ్రాసినచీట్లు ఆధారంగా మందు అమ్మడంకూడా నేరమే. మందులషాపు యజమాన్లు, మెడికల్ రిప్రజెంటేటివ్లుకూడా గమనించకోరుచున్నాము.

Medical Ethics and Public Relations Standing Committee; Andhra Pradesh State Branch of Indian Medical Association.

## ది నెల్లూరు డిస్ట్రిక్టు లారీ ఓనర్సు అసోసియేషన్

రిజిష్టర్డు నెం. 10/60

స్టోన్‌హవున్‌పేట : : నెల్లూరు-524002.

### సర్వసభ్య సమావేశము

పై అసోసియేషన్ సర్వసభ్య సమావేశము 25-4-1976 తేది ఆదివారము ఉదయం 9 గంటలనుండి శ్రీ పాండురంగ అన్నదానసమాజములో శ్రీ బి. కృష్ణారెడ్డిగారి అధ్యక్షతన జరుగును. కాబట్టి పై అసోసియేషన్ సభ్యులందరూ రావలసినదిగా ప్రార్థన.

-: అజెండా :-

ఉదయం 9-00 గంటలకు : కాఫీ

9-30 గంటలకు : సమావేశము ప్రారంభము

1. కార్యదర్శి నివేదిక
2. 1975-76 సంవత్సరపు జమాఖర్చుల నివేదిక
3. 1960 నుండీ మన అసోసియేషన్ ప్రెసిడెంటు, సెక్రటరి ట్రెజరర్సుగా పనిచేసినవారికి సన్మానము, బి. కృష్ణారెడ్డిగారు రాష్ట్ర అసోసియేషన్ ప్రెసిడెంటుగా ఎన్నికైనందుకు అభినందన
4. ప్రస్తుతము అమలు జరుగుతున్న రేటు, లోడు కంట్రోల్సుపై చర్చ.
5. లారీ ఓనర్సు కోఆపరేటివ్ సొసైటీ వెంటనే ఏర్పాటు చేయువిషయమై తుదినిర్ణయము తీసుకొనుట
6. కో-ఆపరేటివ్ సొసైటీతరపున వర్కుషాపు ఏర్పాటు మన లారీలను మనమే ఇన్స్‌పెక్షన్ చేసుకొను విషయముగురించి
7. జిల్లాలో కో-ఆపరేటివ్ సొసైటీతరపున మోటారు డ్రైవింగు ట్రైనింగుస్కూలు ఏర్పాటువిషయము, పార్శిల్ బుకింగ్ ఆఫీసు, స్వంతముగా ట్రాన్స్‌పోర్టు కాంట్రాక్టులు చేసుకొనుటగురించి

మధ్యాహ్నము : 1-00 గంటనుండి 2-30 వరకూ భోజనము.

మధ్యాహ్నము : 2-30 గంటలకు సమావేశము ప్రారంభము ఎన్నికలు, ఇతరవిషయములపై చర్చ

సాయంత్రము : 5-00 గంటలకు సమావేశము ముగింపు.

— ఇట్లు —

యల్. వేణుగోపాలరావు బి. ఇ.

సెక్రటరీ.

# హరిజనులు ఇతరులసాయాన్ని స్వీకరిస్తూనే, స్వయంశక్తిని సంస్కారపూర్ణం చేసుకోవాలె!

మన హరిజన మహాసభల సందర్భాలలో గాంధేయ మహామహోపాధ్యాయ దవదగిన ప్రబాకర్జీ కొన్ని దక్కని సూచనలు చేసినారు. సభలు మహోత్సవోపేతంగా జరిగినవి గనక, ఇక వారి సూచనలను అమలు పరచడమే తరువాయి.

ఆ సూచనలలో కొన్ని హరిజనుల స్వావలంబనకు సంబంధించినవి. ఎన్ని విధాలవారు ఆరోధికంగా సంస్కారం

□□ చుండి జగన్నాథం □□

పొంది, హరిజన సమస్యను రూపుమాపగలరో తెలియజేయడమైనది ఇది ఎంత సహాయసందర్భ శుద్ధిగల అంశమో ఒక వృత్తాంతంవల్ల తెలుస్తున్నది.

సమాచార్ ద్వారా ఆ వృత్తాంతం అందినది. 9 ఏప్రెల్ 1976 'హిందుస్తాన్ టైమ్స్'లో అది ప్రకటితమైనది. ఇతర పత్రికలలో నూ [illegible] ముందుగా. వృత్తాంతం విందామా? గుజరాత్ మెహసానా మండలంలో హరిజనుల సమూహం ఎక్కువగా వున్నది. కొందరు విద్యాధికులై పదవులు సంపాదించారు. ఇతరులు అభివృద్ధికి రావలెననే అభిలాషతో వున్నారు వ్యవసాయంలో, పరిశ్రమలలో వారికి అవకాశాలమెండు. కాని, తమ దురాచారాలే వారిని అట్టకపరుస్తున్నవి. వాటి నిర్మూలనానికై 'గరుడ్'అనే పత్రిక ద్వారా శ్రీమాలి అనే మాలదాసరి పూనుకున్నాడు. శ్రీమాలి సాంప్రదాయికంగా గురూజీ అంటారు. ఆయన ప్రభావం ఎక్కువై హరిజన సంఘీయులలో సంస్కారభావాలు కలిగేసరికి ఆ సంఘీయులపై పెత్తనం సాగిస్తున్న పెద్దలకు కోపం వచ్చింది. ఇంకా సంస్కారభావాలకు లోనుగాని జనాన్ని పోగుచేసి శ్రీమాలిపై మెరావో చేశారు. అతణ్ణి ఆదరించే శ్రీమాలి జన్మస్థలాన్ని ధ్వంసం చేస్తామన్నారు

అంతటి శ్రీమాలి నివాసగ్రామానికి చెందిన హరిజనులు తయారంపిళ్లై తమ గురూజీని వెలివేసి, పూరవిడిచి వెళ్ళమం కోరినారు. అంతేగాక, వెలిపడిన గురూజీకి సాయపడేవారు సంఘానికి వెయ్యి రూపాయల జరిమానా కట్టవలెనని తీర్మానించారు.

పై వృత్తాంతం చిత్రమైనది. హరిజన సమూహాలలో కొన్ని ఇంకా ఎన్ని శతాబ్దాల వెనకబడివున్నవో తెలుస్తున్నది. ఇతర ప్రాంతాలలో సవర్ణులు హరిజనులపై అత్యాచారాలు జరిపిన దృష్టాంతాలున్నవి. కాని, హరిజనులే తమ సంస్కారాన్ని ప్రోత్సహించే వ్యక్తిని ముప్పతిప్పలు పెట్టడం మన వినికిడిలో ఇదే ప్రథమం.

అనగా, ఈనాడు హరిజనులలో అత్యతివాదులైన దళితపంథీయులు, అతి సంకుచితవాదులైన బృందాలవారూ వున్నారు. అందువలన, హరిజనులు ఇతరులు తమకు చేసే ఉపకారం స్వీకరిస్తూనే, స్వయంశక్తిని సంస్కారపూర్ణం చేసుకునే ప్రయత్నం చేయవలెను. ఒక నూతనాధ్యాయం దీనితో హరిజనాభ్యుదయ చరిత్రలో ఆరంభమవుతుంది.

। । ।

అదంతా మన అంతరంగిక విషయం. అవేల, మన పొరుగునవున్న ఇద్దరూ ఇటునుంచీ, అటునుంచీ మనపైకి దూకడానికి పొంచివున్నారని మన నాయకులు మనకు చెబుతూవున్నారు. అందువలన, మనం జాగ్రత్తగా మసలకోవలెను.

మన దేశంపై వైరభావాన్ని విరమించని ఒక పొరుగు సీమలో అసలేమి జరుగుతున్నదో అర్థం కావడంలేదు.

మితవాదులు - అతివాదులు ఒకరిపైకి ఒకరు కత్తులుదూస్తున్నారని తెలుస్తున్నది. మావో ఆశీర్వాదం అతివాదులకే వున్నదట ఆయన సతీమణి చియాంగ్-చింగ్ అతివాదుల పక్షాన్నే వున్నదట.

నిన్నటి తెంగ్ మితవాదులకు, నేటి హువా అతివాదులకు ఆదరణీయుడట ఈ 'వాదు'ల సిద్ధాంతాలలో, కార్యక్రమాలలో ఏమి తేడాలున్నవో మన బోంట్లకు తెలియడం కష్టం. ఒకర్నొకరు నిందించుకుంటూ విసిరే వషట్కార శత సహస్రం కర్ణకఠోరంగా వుంటున్నది.

మన ప్రపంచంలోకూడా భేదాలుంటవి. ఆంగ్లసీమలో లేబర్‌పార్టీ దేశాన్ని పరిపాలిస్తూ చీలికలైనా ఎంత ఉదాత్తంగా ఒకరిపట్ల ఒకరు ప్రవర్తిస్తున్నారో చూడండి.

ఐతే, అది మన ప్రపంచంగాదు, మరో ప్రపంచం. దాని తీరుతెన్నులు వేరు.

# ఉన్నమాట—

## పాలకులు-ప్రజలమధ్య అంతస్తులు, అంతరాలు తగ్గిస్తాయి పాదయాత్రలు!

పాదయాత్ర అనేది మనకు చాల పాతది; ఏ పేరూ పెట్టుకోకుండ జరిగింది కాబట్టి, ప్రచారం లేకుండా జరిగింది కాబట్టి దాన్నెవరూ ప్రత్యేకంగా గుర్తించలేదు. గాంధీజీ సత్యాగ్రహాలన్నీ పాదయాత్రలే గదా! దండి సత్యాగ్రహం పాదయాత్రతోనే జరిగింది; 1940 వ్యక్తిసత్యాగ్రహంలో శిక్షింపబడనివారిని 'చలో ఢిల్లీ' అంటూ ప్రచారం చేసుకుంటూ కాలినడకన ఢిల్లీకి చేరమని ఆదేశించారు గాంధీజీ. అంతకుముందు జండా సత్యాగ్రహంలో కూడా అంతే. హిందూ ముస్లిం సఖ్యత కోసం నౌఖాలీ (అప్పటి బెంగాల్ రాష్ట్రం; ఇప్పటి బాంగ్లాదేశ్) ప్రాంతంలో గాంధీజీ పర్యటించింది కాలినడకనే అంతేకాదు, గాంధీజీ నిత్యం నియమబద్ధంగా షికారుకు నడిచేవారు; మహా మహా నాయకులు ఆ సమయంలో వారితో రాజకీయ సమాలోచనలు జరిపేవారు. ఆయన నడకతో కలుసుకోవాలంటే ఈ నాయకులు పరుగుతియ్యవలసివచ్చేది. గాంధీజీ దగ్గర దగ్గర ప్రదేశాలకు కాలినడకనే పోయేవారు; కారుగీరు ఎక్కేవారుకాదు 1946లో గాంధీజీ కడసారిగా మద్రాసు వచ్చారు; ఈ 'యథార్థవాది' మొదటగా ఆయన్ను చూచింది అప్పుడే. త్యాగరాయనగర్‌లో హిందీ ప్రచార సభ రజతోత్సవాలు. అప్పుడే అక్కడే వేరు వేరు చోట్ల వేరు వేరు సభలు విద్యార్థి కాంగ్రెస్ మహాసభకూడా జరిగింది; మద్రాసు రాష్ట్రంలోని అన్ని జిల్లాలనుండి పన్నెండువేలమంది విద్యార్థి ప్రతినిధులొచ్చి పాల్గొన్న సభ అది. అన్ని సభలకు గాంధీ నడిచేపోయేవారు. ఆయన నడిచేటప్పుడు మనుషులను పూతగా చేసుకునేవారే గాని, ఎంతవేగంగా నడిచేవారనుకున్నారు! ఇది ఎందుకు చెప్పవలసి వస్తున్నదంటే, ఇప్పుడు కాంగ్రెస్


యథార్థవాది

నాయకులు, అందులోనూ మంత్రులు ఒకే కాంపౌండులో ఒకచోటనుండి ఇంకో చోటుకు కూడా కారులో నర్ అనిపోయి దిగుతున్నారు; దాపు దర్పం చెప్పి వచ్చేలా, అందరూ నోరుతెరుకొని చూసేలా దిగుతున్నారు! గాంధీజీ సత్యాహింసలకే కాదు, శారీరక శ్రమకుకూడా అంత విలువ యిచ్చేవారు; నిరాడంబరతకు ఆయన ప్రతిరూపం.

జండా సత్యాగ్రహంలో, జండాచేబూని నాగపూరువరకు నడచిన నెల్లూరు దేశభక్తులున్నారు. సూళ్ళూరుపేట తాలూకాకు చెందిన శ్రీ వేనాటి వెంకటరెడ్డి ఆయన. ఈనాడు ఆ టువంటివారు కనపడరు! వ్యక్తి సత్యాగ్రహంలో శిక్షింపబడని ఎందరో మంది సత్యాగ్రహులు గ్రామగ్రామాన ప్రచారంచేసుకుంటూ ఢిల్లీమార్గం పట్టారు. అటువంటివారు గూడూరు డివిజన్ లో ఎక్కువ. సబ్‌కలెక్టరుగావుండిన శ్రీ గర్లిటీ

—[illegible] 8 వ పేజీలో


ఇంటింటా నమ్మకకు పెట్టిన పేరు - గోద్రెజ్ Godrej



స్టాకిస్టులు : పి. ఓబుల్ రెడ్డి అండ్ సన్స్

1949 MORE THAN 26 YEARS OF SINCERE SERVICE 1976

విజయవాడ గుంటూరు ఒంగోలు నెల్లూరు తిరుపతి

